ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

నేడు జరుగనున్న వరంగల్ –ఖమ్మం– నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ సెంటర్ నుంచి జిల్లా వ్యాప్తంగా అధికారులు, సిబ్బంది పోలింగ్ సామగ్రి తీసుకెళ్లారు. అనంతరం అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లకు తరలి వెళ్లారు. **-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్**

నల్లగొండ : సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ : సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రానికి బయల్దేరడానికి సిద్ధంగా బస్సులు, జీప్‌లు

నల్లగొండ నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న అధికారులు

నల్లగొండలో ఎన్నికల సామగ్రి చూసుకుంటున్న అధికారులు

నల్లగొండలో బ్యాలెట్ పేపర్లు తీసుకొస్తున్న సిబ్బంది

నల్లగొండ నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న అధికారులు, సిబ్బంది

హాలియా జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న తాసీల్దార్ జయశ్రీ

త్రిపురారం : పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అధికారులు

1,100 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు

● ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, మే 26 : ఉప ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నిక సజావుగా శాంతియుతంగా నిర్వహించడానికి అడిషనల్ ఎస్పీ. ఐదుగురు డీఎస్పీలు 22 మంది సీఐలు 64 మంది ఎస్ ఐలతో కలిపి మొత్తం1,100 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 97 పోలింఒగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని, ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి గానీ, సీ–విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

మునుగోడు : పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్‌రావు

మునుగోడు :మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అదనపు పూర్ణచందర్ రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టభద్రులూ ఆలోచించి ఓటెయ్యండి

- రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి
- బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, మే 26 : ఖమ్మ– వరంగల్–నల్లగొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పట్టభద్రులందరూ ఆలోచించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ కోరారు. అదివారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి ఓటేసినందుకే రాష్ట్రాన్ని కాంగ్రెసోళ్లు ఆగం చేస్తున్నారని, మళ్లీ వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగం వదిలి ప్రజా సేవ చేయడానికి వచ్చిన రాకేశ్‌రెడ్డికి కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని, ఆయనను గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాటం చేస్తారన్నారు. సామన్య కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుకగా వ్యవహరిస్తూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, గండబోయిన లింగం యాదవ్, పెద్దిశెట్టి సత్యం, రావుల వెంకటయ్య, దాచేపల్లి నరేందర్, వరికుప్పల పాండు, తోటపల్లి శ్రీను, బోడగిరి, ముడావత్ పాండు, గోవింద్‌నాయక్, పి.ఏరుకొండ లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పూజలు

బంగారు మైసమ్మ ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును సన్మానిస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ, మే 26 : మండలంలోని టీక్యాతండా గ్రామ బంగారు మైసమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మాజీ వైస్ ఛైర్మన్ లావూరి మేఘ్యానాయక్, వీరకోటి రెడ్డి, ఎంపీటీసీ ధీరావత్ లక్ష్మీతులసీరామ్, మంగ్యానాయక్, శ్రీనునాయక్, నాగునాయక్, బాలునాయక్, సైదానాయక్ పాల్గొన్నారు.

చెరువు శిఖం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

వెంచర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతులు

నార్కట్‌పల్లి, మే 26 : మండలంలోని చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధికి చెందిన పడమటి చెరువును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు ఆదివారం ధర్నా నిర్వహించారు. యశోధర టౌన్‌షిప్ యాజమాన్యం చెరువును పూర్తిగా పూడ్చివేశారని పేర్కొన్నారు. ప్లాటు రాళ్లను పాతి వెంచర్ చేయడంతో తాజా మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ రైతులు వెంచర్ వద్ద ఆందోళన నిర్వహించారు. వెంచర్‌పై విచారణ జరిపి సర్వేతో చెరువు శిఖం కాపాడాలని డిమాండ్ చేశారు.

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

తిప్పర్తి, మే 26 : పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశరాజుపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాములు(60)కొన్నేండ్లుగా ఛాతీ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. అయిన నొప్పి బాధను భరించలేక ఆదివారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి కుమారుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగయ్య తెలిపారు. రాములుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్సపొందుతూ యువకుడు మృతి

సామేల్ (ఫైల్)

త్రిపురారం, మే 26 : కడుపు నొప్పి భరించ లేక పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బాబు సాయిపేట గ్రామానికి చెందిన గల్లెపోగు సామేల్(27) పెద్దదేవులపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో స్టోర్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. సామేల్ కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు ఈనెల 23న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పొలాలకు పిచికారీ చేసే పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు సామేల్‌ను చికిత్స హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో ఈసీఐ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. సామేలు తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 11,143 పట్టభద్రులు

హాలియా , మే 26 : ఎమ్మెల్సీ ఎన్నికలకు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించి అన్ని మండల కేంద్రాల్లో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 11,143 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. అందులో అనుముల మండలంలో 2,196 మంది, తిరుమలగిరి సాగర్ మండలంలో 1,316 మంది, త్రిపురారం మండలంలో 1,976 మంది, నిడమనూరు మండలంలో 1,898 మంది, పెద్దవూర మండలంలో 2,331 మంది, గుర్రంపోడు మండలంలో 1,426 మంది ఓటర్లు ఉన్నారు. తిరుమలగిరి (సాగర్) మండలంలో మినహా మిగిలిన అన్ని మండల కేంద్రాల్లో రెండేసి పోలింగ్ బూత్‌ల చొప్పున ఏర్పాటు చేశారు. హాలియాలో పోలింగ్ కేంద్రాలను తాసీల్దార్ జయశ్రీ పరిశీలించారు. మొత్తం 11 పోలింగ్ బూత్‌లను ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

పల్లె ప్రకృతి వనాల పరిశీలన

త్రిపురారం, మే 26: మండలంలోని త్రిపురారం, బెజ్జికల్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు, కంపోస్ట్ షెడ్‌లను ఆదివారం సాయంత్రం డీపీఓ మురళి పరిశీలించారు. కంపోస్ట్ ఎరువుల తయారీలో అలసత్వం వహించవద్దని, పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు అభివృద్ధి చెందే దిశగా పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న క్రీడా ప్రాంగణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని గ్రామాల్లో నర్సరీలు, పల్లెప్రకృతివనాలు ఏపుగా పెరిగేలా చూడాలని, పంచాయతీ కార్యదర్శి విధిగా పనులను పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ కోడిరెక్క రాజేందర్ కుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న డీపీఓ మురళి

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

● ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, మే 26 : పట్టణ పరిధిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధాంతి బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు పెందోట సోమయ్య, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, జెర్రిపోతుల భరత్, రాదారపు భిక్షపతి, వేముల నర్సింహ, సత్తయ్య, పుల్లెంల శ్రీను, గిరి, నర్సింహ, రాంరెడ్డి, వడ్డెగోని నర్సింహ, కొండల్ రెడ్డి, అర్చకులు ఉత్తరపల్లి అనంతాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం వృద్ధి : ఏఓ

మిర్యాలగూడ, మే 26: రైతులు తమ వ్యవసాయ భూముల్లో పచ్చిరొట్ట పైర్లు సాగు చేసినట్లయితే నేల భూసారం పెరుగుతుందని ఏఓ సరిత అన్నారు. ఆదివారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే పచ్చిరొట్ట పైర్లు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు మిర్యాలగూడ పీఏసీఎస్‌లో, నందిపాడు టీఎస్ సీడ్స్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ 30 కిలోల రూ.1,116, జనుము 40 కిలోల రూ.1,448, పిల్లి పెసర 20 కిలోలు రూ.1,084 ధరతో అందిస్తున్నట్లు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

చందంపేట, మే 26 : పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగాల హరీశ్ చారీ పుట్టిన రోజు సందర్భంగా పోలేపల్లి గేటు వద్ద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రజలు, పాదాచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరేశ్, జనార్దన్, శంకర్, ఆంజనేయులు, సతీశ్, యుగేంధర్, విశ్వనాథం, బ్రహ్మచారి, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొండమల్లేపల్లి, మే 26 : మండలంలోని అంబోతుతండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 6.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తండాలో అంగోతు సుమన్ ఇంట్లో బియ్యం నిల్వ ఉన్న సమాచారం ఉండడంతో దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.

బీఆర్ఎస్ నేత కొండల్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళి

దేవరకొండరూరల్, మే 26 : మండలంలోని జిల్లేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంకెపల్లి కొండల్‌రెడ్డి ఆదివారం ఉదయం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆదివారం గ్రామానికి వెళ్లి కొండల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయ న వెంట వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, నాయకులు మునుకుంట్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టివేత

నల్లబెల్లం పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

కొండమల్లేపల్లి, మే 26 : మండలంలోని చెన్నారం గేటు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రూ.7.36 లక్షల విలువ గల నల్లబెల్లం, పటికను దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి సంతోష్ ఆదేశాల మేరకు చెన్నారం గేటు సమీపంలో ట్రాలీ ఆటో తరలిస్తున్న 4,200 కిలోల నల్లబెల్లం, 360 కిలోల పటిక సెల్‌ఫోన్, అక్రమంగా తరలిస్తున్న నిందితుడిని పట్టుకుని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాంతంలో సారా తయారు చేస్తున్నట్లు పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సింహ, పి.వీరబాబు, కానిస్టేబుళ్లు మర్ల కృష్ణ, బి. కృష్ణ, ఎన్. కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మధుకు గౌరవ డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న వాకిటి మధు.

మిర్యాలగూడ, మే 26 : మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వాకిటి మధుకు అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ మీడియా కమ్యూనికేషన్ రంగాల్లో విశేష కృషిని గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్ హోటల్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన పదిమందికి డాక్టరేట్లు అందజేశారు. అవార్డులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రదానం చేశారు వాకిటి మధు గతంలో ఆకాశవాణిలో సహాయ కార్యక్రమాల నిర్వాహకుడిగా హైదరాబాద్ దూరదర్శన్‌లో న్యూస్ రీడర్‌గా, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా, ఎఫ్‌డీసీలో స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేశారు. గతంలో ప్రజా సంబంధాలపై రెండు పుస్తకాలను, భారతీయ సినిమాపై ఒక పుస్తకాన్ని రచించారు. ప్రస్తుతం భారత ప్రజా సంబంధాల సొసైటీ జాతీయ సభ్యుడిగా ఉన్నారు. మధుకు డాక్టరేట్ లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

డాక్టర్ శంకర్‌కు వైద్యరత్న నేషనల్ అవార్డు

వైద్యరత్న అవార్డును అందుకుంటున్న డాక్టర్ శంకర్ రమావత్

ఔచందంపేట(దేవరకొండ), మే 26 :వివిధ రంగాల్లో నిష్ణాతులకు బహుజన సాహిత్య అకాడమీ(బీ.ఎస్.ఏ) ఆధ్వర్యంలో వైద్య రత్న నేషనల్ అవార్డు అందజేస్తున్నది. అందులో భాగంగా 2024 సంవత్సరం లక్ష్మి విజయ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ రమావత్ ఆదివారం దేవరకొండలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బీ.ఎస్.ఏ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఏడాది ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలోబీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటి సభ్యుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అ 'పూర్వ' సమ్మేళనం

నకిరేకల్ : అప్పటి అధ్యాపకులతో 1997–99 బ్యాచ్ కాకతీయ విద్యార్థులు

నకిరేకల్, మే 26 : నకిరేకల్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ 1997–99 బ్యాచ్ విద్యార్థులు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి అధ్యాపకులను విద్యార్థులు శాలువా, మెమోంటోతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గూడురు సుధాకర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, జానయ్య, భరణికుమార్,శ్రీనివాస్, రాములు, కృష్ణ, పద్మాచారి, శ్రీనివాసచారి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలంలోని గురజాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు 25 యేండ్ల తరువాత కలుసుకున్నారు. ఈసందర్భంగా గురువులకు పాదాభివందనం చేసి శాలువాలతోసన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సాంబయ్య, రాంరెడ్డి, రామ్మూర్తి, అశోక్, సురేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు కిశోర్‌కుమార్, ఇమ్మడి రాంబాబు, అంజయ్య, నక్క మల్లేశ్, కోక చంద్రశేఖర్, నవీన్, కృష్ణ, కళ్యాణి, ఉమారాణి పాల్గొన్నారు.

● హాలియా: హాలియా పట్టణంలోని నలంద పాఠశాలకు చెందిన 2004–05 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జలేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్, సోమయ్య, రాంబాబు, చలమల వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : గురజాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

హాలియా: నలంద పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

క్రీడాకారులకు పౌష్టికాహారం

పౌష్టికాహారం అందజేస్తున్న నరేశ్

చిట్యాల, మే 26 : తెలంగాణ యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణ కేంద్రంలోని క్రీడాకారులకు సీనియర్ హాకీ క్రీడాకారుడు ఉయ్యాల నర్శ ఆదివారం పండ్లు, గుడ్లు పంపిణీ చేశాడు. కార్యక్రమంలో కోచ్ గంగాపురం రాము, కొండ పరమేశ్, సుంకరి నర్సింహ, మర్రి కల్పన, ఎస్. మహేశ్, డీ. శివ, పాకాల మధు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు
నేను, వరికుప్పల చిన్న జంగయ్య @ చిన జంగయ్య వరికుప్పల, తండ్రి: వరికుప్పల బిక్షపతి, వయస్సు: 48 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 2-100/2, భట్టిగూడెం గ్రామం, బీబీనగర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలియజేయునది ఏమనగా, ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు ప్రకారం నా పేరు చిన్న జంగయ్య వరికుప్పల. అలాగే, పాస్‌పోర్ట్ ప్రకారం నా పేరు చిన జంగయ్య. కావున ఈ రెండు పేర్లు ఒకటే మరియు నాకు చెందినవే.

గమనిక
క్లాసిఫైడ్స్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన మేరకు క్షుణ్ణంగా విచారించడం కోసంగా పాఠకులకు సూచించదగినవి. ప్రకటనదారు చెబుతున్న, తెలుపుతున్న వివరాలతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★Wanted Receptionist Part Time/ Full Time in Reputed Hospital at Nalgonda. Male/ Female, Qulifications: Graduation, Age: 23 to 40 yrs., Good English, Salary Negotiable, Walk-in-Interview On 30-05-2024 at 10 AM. Contact Cell: 9553755914, 9652522023.
NLG-00

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638